కన్ను పొడుచుకున్నా కానరాని కారు చీకటి.
చీకట్లను చీలుస్తూ ఫ్లడ్‌లైట్ వెలుగులో సాగిపోతోంది నలుపురంగు అంబాసిడర్ కారు.
కారులో ఉన్న కుర్రకారు హుషారుగా విజిల్ వేస్తూ సాగిపోతున్నారు.
అప్పటికే కారు స్పీడోమీటర్ వంద దాటింది.
ముందు సీట్లో కూర్చున్న రఘు ''ఒరే మాధవ్ ఇలా ఎడ్లబండిలా తోలితే మనం గోవా ఎప్పటికి చేరుకుంటాం... కొంచెం స్పీడు పెంచు...'' అన్నాడు.
కారు అప్పటికే ఓ దట్టమైన అడవి గుండా సాగుతోంది.
డ్రైవింగ్ సీట్లో వున్న మాధవ్ యాక్సలేటర్‌ను కాలితో బలంగా నొక్కాడు.

# పాతబంగ్లా

## ఆదిత్య

కారు మరింత స్పీడ్ అందుకుంది. మురళి, వేణు, మాయలు హుషారుగా పాటలు పాడుతున్నారు. రోడ్డుకిరువైపులా పెద్ద పెద్ద చెట్లు జడలు విర బోసుకుని గాలికి దయ్యాల్లా తలలూపుతున్నాయి.

ఆకాశంలో ఉండుండి మెరుపులు మెరుస్తున్నాయి. ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకున్నాయి. హఠాత్తుగా ఎక్కడో ఉరుము ఉరిమింది. ఒక్కసారిగా హోరుమంటూ వర్షం ప్రారంభమైంది.

''హేయ్...భలే థ్రిల్లింగ్‌గా ఉంది... కారడవిలో, కారుచీకట్లో, కారుమబ్బుల్తో బాటు కారులో ప్రయాణం... భలే... భలే..'' అంటూ చప్పట్లు కొట్టింది మాయ.

''డోంట్‌బి సిల్లీ... మీకేం హాయిగా వెనక సీట్లో కూర్చుని కబుర్లు చెబుతున్నారు. నాకు కారు నడపడం ఎంత కష్టంగా ఉందో తెలుసా. ఈ కుండ పోత వర్షంలో అసలు దారే కనబడట్లేదు''

అలా వాళ్లు మాట్లాడుతుండగానే వాళ్ళ కారు సర్రమంటూ ఓ పక్కకు తిరిగి అక్కడున్న ఓ పెద్ద చెట్టును ఢీకొట్టి ఆగిపోయింది. కారులోని అందరూ ఈ హఠాత్ పరిణామానికి విస్తుపోయారు. కారు ఆగగానే ఆందోళనగా ''ఏమయింది..?''అడిగారు కోరస్‌గా.


''ఉండండీ ఏమయిందో నాకు అర్థం కావట్లేదు. దిగి చూస్తా..'' ఆ జోరు వర్షంలోనే కారు దిగాడు.

అతను వద్దంటున్నా చేతుల్లో టార్చిలైట్లు పట్టుకొని అందరూ దిగారు. ''ఏయ్... ముందుకు రాకండి'' అంటూ వారించాడు రఘు.

అందరు టక్కున ఆగిపోయారు. ముందుకెళ్లి చూసిన రఘు, మాధవ్‌లకు అంత వర్షంలోనూ నిలువెల్లా చెమటలు పట్టాయి వాళ్ళిద్దరికీ.

వద్దంటున్న ఆ వెనకనే వచ్చిన మిగతా వాళ్ళంతా కూడా పెద్దగా నిట్టూర్చారు. కారు ఆగిన స్థలానికి కొద్ది దూరంలోనే పెద్ద లోయ కనిపించింది.

అందరూ 'ఓ గాడ్' అనకుండా ఉండలేక పోయారు. వెంట్రుకవాసిలో పెద్దప్రమాదం తప్పింది. ఇంతలో మరొక్కసారి ఆకాశంలో మెరుపు మెరిసింది. మెరుపు మెరిసిన దిక్కు తల తిప్పి చూసారు. ఆ మెరుపు వెలుగులో ఓ పెద్ద బంగళా కనిపించింది. ఆ బంగళాను చూస్తూనే ''ఇక ఈ వర్షంలో ప్రయాణం చేయడం కష్టం. ఈ రాత్రి ఆ కనబడే బంగళాలో తలదాచుకుందాం'' అన్నాడు రఘు.




అదే సబబు అనుకున్నారు అందరూ. ఆ పాత బంగళావైపు అడుగేసారు.

✦✦✦

ప్రహరీ గేటు తీసుకొని లోపలికి ప్రవేశించి ''ఏవండి... ఎవరండీ ఈ ఇంట్లో..'' అంటూ పిలిచారు.

కాని ఎలాంటిసమాధానం లేదు. నలుగురు నాలుగు దిక్కులు కలియదిరిగారు. ఎక్కడా ఎలాంటి అలికిడి వినిపించలేదు.

అందరూ ముఖద్వారం వద్ద నిల్చొని తలుపు తట్టసాగారు. ఇంతలో– వీళ్ళవెనక వైపు నుంచి ''ఎవరూ..?'' అన్న స్వరం వినిపించింది.

అందరూ తలతిప్పి వెనక్కి తిరిగి చూసారు. చూస్తున్న అందరి గుండె ఝల్లుమంది. తలనిండా ముసుగుతో బారెడు గడ్డంతో చేతిలో ఓ గుడ్డిదీపం చేతబూని ఓ వృద్ధుడు నిల్చొని ఉన్నాడు.

''ఎవరు బాబు మీరు, ఈ రాత్రివేళ ఇలా వచ్చారు?'' అంటూ అడిగాడు.

ఎవరికి నోటిమాట పెగల్లేదు. రఘు మాత్రం ధైర్యం చేసి ''మేమంతా ఇటునుండి తలుపు తడుతుంటే నువ్వు వెనకనుండి ఎలా వచ్చావు?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''బాబూ, నేనీ బంగళాలో ఉండనండి. వెనక వైపు అవుట్ హౌస్‌లో ఉంటాను. అట్నుంచి వచ్చేసరికి ఆలస్యమైంది''

''సరే గాని ఈ రాత్రి మేమిక్కడ బసచేయాలి. ఈ వర్షంలో ప్రయాణం సాధ్యంకాదు'' మాధవ్ చెప్పడం పూర్తి కాలేదు.

''ఇక్కడా... బాబు... మీరుండలేరు...'' అన్నాడా వృద్ధుడు భయంభయంగా.

''ఏ! ఎందుకుండలేము? ఇంతకీ నీ పేరేమిటీ?'' అడిగారు మురళి, వినోద్‌లు.

''నా పేరు భైరవ్... ఈ బంగళా ఠాకూర్ హరి ప్రసాద్‌ది. ఆయన ఆత్మ ఇక్కడ సంచరిస్తుంటుందని ఈ చుట్టుప్రక్కల గ్రామ ప్రజల నమ్మకం'' భైరవ్ మాట పూర్తికాకుండానే ''ట్రాష్... ఇంకా ఈ కాలంలో ఆత్మ, గీత్మ ఎవరు నమ్ముతారు. మాకలాంటి నమ్మకాలేవీ లేవు'' అంటూ తన ఫ్రెండ్స్ వైపు తిరిగాడు రఘు.

అందరు అవునన్నట్లుగా తలలూపారు. మాయకు మాత్రం భయంగా వుంది.

''ఈ వర్షంలో మేమెక్కడికీ వెళ్ళలేం కనుక ఈ రాత్రి ఇక్కడే బస చేస్తాం. నువ్వు తలుపు తియ్యి'' అంటూ హుకుం జారీ చేశాడు మాధవ్.

''మీ ఇష్టం'' అంటూ అయిష్టంగా బంగళా తలుపులు తెరిచాడు భైరవ్.

కిర్రుమంటూ తలుపు తెరుచుకున్నాయి. చాలకాలంగా ఎవ్వరూ నివాసం ఉండటం లేనందు వల్ల గబ్బిలాలు నివాసముంటున్నాయి.

తలుపులు తెరిచిన అలికిడికి టపాటపా ఎగిరి పోయాయి కొన్ని గబ్బిలాలు. మగవాళ్ళంతా బంగళాలోకి ప్రవేశించారు గాని మాయ మాత్రం భయంగా నిల్చొంది. భయంతో నిల్చున్న మాయ దగ్గరకు భైరవ్ వచ్చి ''లోపలికి రామ్మా'' అని పిలిచాడు సౌమ్యంగా. ఏదో మంత్రం వేసినట్టే అతన్ని ఫాలో అయింది మాయ.

బాగా అలసిపోయి వుండడంవల్ల భైరవ్ చూపించిన గదుల్లో ఆదమరిచి నిద్రకుపక్రమించారు. కాని మాయకు నిద్ర పట్టలేదు. నెమ్మదిగా తన గదిలో నుండి బయటకొచ్చి హాల్లో గోడలకు వేలాడదీసిన తైలవర్ణ చిత్రపటాలను కొవ్వొత్తుల వెలుగులో చూడసాగింది.

ఆ పటంలో జమీందారు కుటుంబసభ్యులు హుందాగా నిల్చొని ఉన్నారు.

ఇంతలో తన పక్కన ఎవరో నిల్చున్నట్టనిపించి తల తిప్పి చూసింది. పక్కన భైరవ్ నిల్చున్నాడు.

''ఏమ్మా నిద్ర పట్టట్లేదా?'' అడిగాడు.

''ఈ ఫోటోలో ఉన్నదెవరూ?'' కుతూహలంగా అడిగింది మాయ.

''ఈయనేనమ్మా ఠాకూర్ హరిప్రసాద్. పక్కన ఆయన భార్య భాగ్యశ్రీ, నిల్చున్న వాళ్ళు ఆయన కొడుకులు, కింద కూర్చున్న వాళ్ళు ఇద్దరు కూతుళ్ళు, భాగ్యశ్రీ వడిలో ఆయన చిన్న కూతురు'' అంటూ వివరించాడు భైరవ్.

''మరి వాళ్ళంతా ఏమైనట్టు..?'' ఆ ప్రశ్న వింటూనే భైరవ్ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

''అదో విషాదగాథ... పచ్చగా ఉన్న ఠాకూర్ కుటుంబాన్ని చూసి ఆయన దాయాదులకు కన్ను కుట్టింది. వాళ్ళలో ధరమ్‌సింగ్ ఈ బంగళాను ఓ ఫైవ్‌స్టార్ హోటల్ వాళ్ళకు అమ్మి కోట్లు గడిద్దామనుకున్నాడు. అయితే ఠాకూర్ గారికి అలా చేయడం ఇష్టం లేదు. ధరమ్‌సింగ్‌కు తోడు మరో తమ్ముడు కరమ్‌సింగ్ కూడా జత చేరాడు. ఎలాగైనా ఈ బంగళాను దక్కించుకోవాలని కుట్ర పన్నారు. దీపావళి పండుగనాడు ఠాకూర్ కుటుంబ సభ్యులందరూ ఏమరుపాటులో వుండగా అగ్నికి ఆహుతి చేశారు..'' అంటూ చెప్పడం పూర్తిచేశాడు.

''మరి ఈ ఇల్లు హోటల్‌గా మారలేదా?''

''ఈ ఇంట్లో ఎనిమిది మంది సజీవదహనం జరిగిన సంగతి తెలిసిన హోటల్ వాళ్ళు తమ ప్రయత్నం విరమించుకున్నారు. అంతేకాక ఠాకూర్ కుటుంబ సభ్యుల ఆత్మలు ఇంట్లో తిరుగుతున్నాయని అందరూ భావించసాగారు. ఓ సారి నీ కుడిచెయ్యి చూపించమ్మా..'' అడిగాడు భైరవ్.

''ఎందుకు?'' అంటూ తన కుడి చెయ్యి ముందుకు చాచింది. ఆ చేతిని అందుకున్న భైరవ్ కళ్ళు విచిత్రంగా మెరిసాయి.

✦✦✦

మర్నాడు కూడా హోరున వర్షం కురుస్తుండటంతో తమ ప్రయాణం వాయిదా వేసుకున్నారు వాళ్ళు. చూస్తుండగానే చీకటిపడింది.

ఓ రాత్రివేళ రఘు రూమ్‌లో నుండి పెద్దగా కేలు వినిపించసాగాయి. అందరూ ఆ గదిలోకి పరుగెత్తారు. అక్కడ శవం కనిపించలేదు కాని ఓ ముసుగుమనిషి చేతిలో కత్తితో హడావిడి చేయసాగాడు. భయంతో అటు ఇటూ పరుగులు తీయసాగారు అందరూ.

భైరవ్ కూడా ఆశ్చర్యంగా ముసుగు మనిషి వైపు చూడసాగాడు. కొద్ది సేపటికి ముసుగు తీసాడా మనిషి అందరూ ఆశ్చర్యంగా చూడసాగారు. అతను రఘు.

''భయపడ్డారా...జస్ట్ తమాషాకు అలా చేసా, మీకో సర్‌ప్రైజ్ ఈ బంగళా మా నాన్నగారు కొన్నారు. త్వరలో ఇక్కడో రిసార్ట్స్ కట్టబోతున్నాం'' అంటూ తెలియజేసాడు.

''ఆ రోజు ఏడుగురు మాత్రమే చనిపోయారు. తల్లి ఒడిలో ఉన్న పసిపాపను అమ్మగారు దూరంగా విసిరేసారు. ఆ పాపను నేనందుకుని ఓ హాస్పిటల్ ముందు వదిలేసాను. ఓ దయామయుడైన డాక్టర్ ఆ పాపను పెంచాడు. ఆ పాపే ఈ మాయ. ఆమె కుడిచేతిలో పుట్టుమచ్చ ఉంటుంది. అది నేను గుర్తించాను. అందులో మీరు ధరమ్‌సింగ్ సంతానం అని తెలియగానే ఈ అవకాశం వదులుకోగూడ దనుకున్నా. మాయకు ఆమె గతం వివరించాను. శత్రుశేషం వుండకూడదనుకుంటే నువ్వు మాత్రం మిగిలావు'' అంటూ వినోద్‌ను షూట్ చేసారు.

''అంటే మీ నాన్నగారు ధరమ్‌సింగా...'' అడిగింది మాయ.

''ఊ...మాధవ్ మా తమ్ముడు, మురళి, వినోద్‌లు మా బాబాయి కరమ్‌సింగ్ కొడుకులు. చాలా కాలం క్రితమే మా నాన్నగారు ఈ బంగళా తీసుకొన్నారు కాని ఇక్కడ దయ్యాలు తిరుగుతున్నాయని ప్రచారం జరిగింది, వాటి అంతు చూద్దామనే వచ్చా''

మాయ భయంతో ''నేనీ దయ్యాల కొంపలో ఉండలేను బాబూ...ప్లీజ్ నన్ను పంపించెయ్యండి. రాత్రికూడా నిద్రలేదు'' అంటూ ప్రాధేయపడింది.

''ఎలా వెళ్తావు కారు కూడా కండీషన్‌లో లేదు'' చెప్పాడు రఘు.

''ఆడకూతురు భయపడుతోంది పోనీ నా బండిమీద పై రోడ్డు దాకా దింపివస్తా'' నన్నాడు భైరవ్.

అప్పటికప్పుడు భైరవ్ జట్కా బండి ఎక్కి వెళ్ళిపోయింది మాయ. మళ్ళీ ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు. కాసేపటికి ఓ మృత్యుకేక వినిపించింది.

గబాగబా అందరూ వచ్చేసరికి మురళి రక్తపు మడుగులో గిలగిలా కొట్టుకుంటున్నాడు. ఓ ముసుగు మనిషి పారిపోవడం కనిపించింది. మిగిలిన వినోద్, మాధవ్‌లు భయంతో ఏంచేయాలో పాలుపోక ఆ ముసుగు మనిషి రఘే మురళిని హతమార్చాడనుకున్నారు.

అలా ఆలోచనలో ఉండగా హఠాత్తుగా ముసుగు మనిషి తమ వైపు దూసుకురావడం కనిపించింది. వినోద్ ప్రాణభయంతో బంగళాలో నుండి చీకటి అని చూడకుండా వేగంగా బయటికి పరుగులు తీయసాగాడు.

కాళ్ళు బురదలో కూరుకుపోతున్నా ప్రాణాలు కాపాడుకోవాలని వినోద్ పరుగు తీస్తూనే వున్నాడు. చీకట్లో ఏవీ కనిపించట్లేదు. అయినా పరుగు ఆపలేదు. కొంతసేపటికి ఓ భయంకరమైన మృత్యుఘోష ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది. చీకట్లో దారి తెలియని వినోద్ లోయలో పడిపోయాడు.

మిగిలిన వినోద్ భయంగా బంగళాలో అడుగుపెట్టాడు అక్కడున్న సోఫాలో కూర్చున్నాడు. కాని సోఫా మీద దృశ్యం చూస్తూనే అతని గుండె గొంతుకలోకి వచ్చింది. అతని పక్కనే రఘు తల మాత్రమే వుంది. అంటే రఘు కూడా చనిపోయాడా ''ఓ గాడ్'' అనుకుంటూ అక్కడినుండి లేచి పరుగెత్తి పారిపోజూసాడు. కాని వెనుకే వెంటాడే మృత్యువులా ముసుగు మనిషి చేతిలో తళతళ మెరిసే కత్తితో కనిపించాడు. కొంత సేపటికి ధైర్యం తెచ్చుకుని జేబులోని రివాల్వర్ తీసి ముసుగు మనిషి వైపు గురిపెట్టాడు. ముసుగు మనిషి ఏమాత్రం భయం లేకుండా మరింత దగ్గరగా రాసాగాడు. రివాల్వర్ పేల్చాడు కాని అందులో నుండి బుల్లెట్లు వెలువడలేదు. తుస్సుమంది. వెనుక నుండి వికటాట్టహాసం వినిపించింది. వెనక్కి తిరిగి చూశాడు. భైరవ్ కనిపించాడు అతని చేతిలో బుల్లెట్.

''ఏయ్ ఎవరు మీరు... ఎందుకిలా మమ్మల్ని వెంటాడుతున్నారు...'' పెద్దగా అరిచాడు వినోద్.

''చచ్చేముందు మీ తండ్రులు చేసిన దారుణం తెలుసుకో...'' అంటూ ముసుగు తొలగించాడు ముసుగుమనిషి . ఆశ్చర్యం ఆ ముసుగు మనిషి ఎవరో కాదు మాయ.

''సరిగ్గా పన్నెండేళ్ళ క్రితం ఠాకూర్ హరి ప్రసాద్ కుటుంబం పచ్చగా ఉండేది. మీ తండ్రులు ధరమ్, కరమ్‌సింగ్‌లు తమ స్వార్థానికి మొత్తం కుటుంబాన్ని అగ్నికి ఆహుతి చేసారు'' మాయ మాట పూర్తికాకుండా భైరవ్ అందుకున్నాడు.

''ఆ రోజు ఏడుగురు మాత్రమే చనిపోయారు. తల్లి ఒడిలో ఉన్న పసిపాపను అమ్మగారు దూరంగా విసిరేసారు. ఆ పాపను నేనందుకుని ఓ హాస్పిటల్ ముందు వదిలేసాను. ఓ దయామయుడైన డాక్టర్ ఆ పాపను పెంచాడు. ఆ పాపే ఈ మాయ. ఆమె కుడిచేతిలో పుట్టుమచ్చ ఉంటుంది. అది నేను గుర్తించాను. అందులో మీరు ధరమ్‌సింగ్ సంతానం అని తెలియగానే ఈ అవకాశం వదులుకోగూడ దనుకున్నా. మాయకు ఆమె గతం వివరించాను. శత్రుశేషం వుండకూడదనుకుంటే నువ్వు మాత్రం మిగిలావు'' అంటూ వినోద్‌ను షూట్ చేసారు.

కుటుంబ సభ్యుల సమాధి ముందు పుష్ప గుచ్ఛం ఉంచి ప్రణమిల్లింది మాయ. ఆ పాత బంగళాను ఆదివాసుల ఆశ్రమంగా మార్చింది మాయ.

✦